గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 01-12-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-12-01 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-12-02 | 2023-12-03 | 2023-12-04 | 2023-12-05 | 2023-12-06 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 4.0 | 8.0 | 25.0 | 21.0 | 3.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.2 | 27.5 | 26.4 | 26.2 | 27.9 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.6 | 20.2 | 19.8 | 19.2 | 21.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 92 | 94 | 96 | 98 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 90 | 92 | 96 | 96 | 88 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 14 | 14 | 9 | 8 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 320 | 340 | 270 | 320 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 7 | 8 | 4 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 26-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 19-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

అధిక వర్షాలకు పొలాల్లో నిలిచి ఆరిన తర్వాతవరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బోఫ్యురాన్ 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి. నత్రజని ఎరువులను అధికవర్షాల సమయంలో వెయ్యరాదు.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వలన అక్కడక్కడా ఒక మోస్తరు నుంచి భారీవర్షం కురిసే అవకాశం వుంది. పక్వ దశలో వున్న పంటలను, కూరగాయలు మరియు పండ్లను వెంటనే కోసి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • పొలంలో నిల్వ వున్న నీటిని తొలగించి పిలక దశలో వున్న వరి పంటలో ఎకరాకు 20 కిలోల యూరియ మరియు 10 కిలోల పోటాష్ ను వెధజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బోఫ్యురాన్ 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • అనేక చోట్ల విస్తారంగా వర్షం కురిసినందున పక్వ దశకు వచ్చి ఇంకా కోత చేపట్టని రైతులు తప్పనిసరిగా మొలక రాక ముందే కోత చేపట్టి ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి. • అధికంగా కురిసిన వర్షాల దృష్ట్యా నేలలో తేమ ఎక్కువ వున్నప్పుడు వేరుశనగ విత్తడం వలన మొలక కుళ్ళు ఏర్పడి నష్టపోయే అవకాశం వుంది. కనుక రబీ వేరుశనగ విత్తుటకు డిసెంబర్ మొదటి పక్షం వరకు సమయం ఉన్నందున రైతులు పంట విత్తుటకు సరైన పరిస్థితులు వున్నప్పుడు విత్తుకొనవలెను. • వర్షంలో బాగా తడిచిన కాయలపై మిథైల్ యుజినాల్ 0.5 – 1.0 శాతం ద్రావణాన్ని వేరుశనగ కాయలపై పిచికారి చేసుకొని ఆఫ్లోటాక్సిన్ శిలీంధ్రం ఆశించకుండా బాగా ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | • అధిక వర్షాల వలన నీరు పారిన కూరగాయ పంటల పొలాల్లో వర్షం తగ్గిన తరువాత యూరియా మరియు పొటాష్ వేసుకోవాలి. • ప్రస్తుతం వంగలో వైరస్ తెగుళ్ళు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా వ్యాధి సోకిన మొక్కలను పీకివేసి ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి కలిపి వర్షం లేని రోజున పిచికారి చెయ్యాలి. |
| మామిడి | • అధికంగా కురిసిన వర్షాలకు అనేక చోట్ల మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసుకుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |